విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 22, డిసెంబరు 2025

రైతుల వెంటే ఉంటాం

- సిమెంట్ పరిశ్రమల అన్యాయాలపై పోరాటాలు
- పచ్చని పొలాల త్యాగంకు కన్నీళ్లే మిగిలాయి
- ఎర్ర జెండానే అన్నదాతలకు అండ
- కమిషన్లకు కక్కుర్తిపడుతూ దగా చేస్తున్న నాయకులు
- సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: సిమెంటు పరిశ్రమల స్థాపనకు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు వెలకట్టలేనివని కానీ వారికి కన్నీరే మిగిలిందని నంద్యాల సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు అన్నారు. బూర్జువా పార్టీలు కార్పొరేట్ రంగానికి అడుగులకు మడుగులొత్తుతూ రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. సిమెంట్ పరిశ్రమలకు భూములు ఇచ్చి అన్యాయానికి గురైన రైతుల వెంట ఉంటామని వారికి న్యాయం జరిగే వరకూ ప్రాణాలను పణంగా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని బెలుం గుహల ఆవరణంలో కొలిమి గుండ్ల సీపీఐ పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, ఏఐకేఎస్ మండల కార్యదర్శి పుల్లయ్య, అవుకు మండల సిపిఐ కార్యదర్శి నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతుల సమస్యలను జిల్లా కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలం నాపరాతి సున్నపు నిక్షేపాలకు ప్రసిద్ధి చెందిందని, విలువైన ఖనిజ సంపాదన దోచుకునేందుకు పరిశ్రమ యజమానులు రైతులను కూలీలుగా మారుస్తున్నారన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిశ్రమలలో ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మట్టి కొడుతున్నారన్నారు. రైతులలో ఐక్యత లేకపోవడం వలన ఈ దుస్థితి నెలకొన్నదని, వారిలో అవగాహన పెంచి చైతన్యం తెచ్చేలా రైతు సంఘం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో అన్నదాతలకు న్యాయం జరిగేలా ఎర్రజెండా భరోసా కల్పిస్తుంది అన్నారు. అన్యాయాలపై ప్రశ్నిస్తే పోలీసుల ద్వారా గొంతు నొక్కిస్తున్నారన్నారు. మండలంలో వేలాది ఎకరాలు సిమెంట్ పరిశ్రమలు కొనుగోలు చేసి రైతులకు జీవనోపాధి లేకుండా చేసి వీధిన పడేసే అన్నారు. పరిశ్రమల రాకతో రైతులు మరింత పేదలుగా మారిపోయారు అన్నారు. పరిశ్రమలు రాకముందు ఉపాధి ఉన్న గ్రామాలలో నేడు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. రైతులకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రాబోయే సంవత్సరంలో రైతు సంఘం తరఫున ప్రతి గ్రామంలో రైతు కుటుంబాన్ని తలుపు తడతామని,వారి సమస్యలను అడిగి తెలుసుకుని పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఆదర్శంగా ఉండవలసిన కొందరు నాయకులు ప్రతి సిమెంట్ బస్తాకు కమిషన్ తీసుకుంటూ పరిశ్రమలకు వంత పాడుతున్నారన్నారు.కలవటాల కోటపాడు గ్రామాల పరిధిలో రైతుల నుండి భూములు కొనుగోలు చేసిన ప్రిజం యాజమాన్యం ఏ చట్టపకారం రామ్కోకు భూములను విక్రయించిందని తెలిపారు. ఎవరి భూములని ఎవరు అమ్ముతున్నారన్నారు. పేదలకు కర్షకులకు, కార్మికులకు న్యాయం జరగాలంటే ఎర్రజెండా ఎగరాల్సిందేనన్నారు. అందరూ ఐక్యంగా ముందుకు సాగినప్పుడే కార్పొరేట్ ఆగడాలుకు అడ్డుకట్ట పడుతుందన్నారు. సీపీఐ రైతు సంఘం నాయకులు వినయ్, వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్ రాజశేఖర్, రామ్మోహన్, శ్రీకాంత్ రెడ్డి, నీలకంఠ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పట్టపగలే.. వెలుగులు

ఇంధన పొదుపు సూక్తులు ప్రజలకేనా...?

చెప్పేవి శ్రీరంగ నీతులు.. చేసేవి విద్యుత్ వృధా పనులు

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్ : ఇంధన పొదుపు వారోత్సవాలు జరుగుతున్న సమయంలో బాధ్యతయుతమైన ప్రభుత్వ అధికారులే విద్యుత్తును వృధా చేయడం విశేషం. ఒకవైపు పొదుపు చేయాలంటూ ప్రకటనలు ఇస్తూ మరోవైపు కార్యాలయంలో విద్యుత్ లైట్లు వెలుగుతున్న పట్టించుకోకపోవడం చూస్తే ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 'ఇంధన పొదుపు వారోత్సవాలు' డిశంబర్ 14 నుండి 20 వరకు ఘనంగా జరుగుతున్నాయి. "విద్యుత్తును ఆదా చేయండి–దేశాన్ని రక్షించండి" అంటూ ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తూ, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నంద్యాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట విద్యుత్తును పొదుపు చేద్దామంటూ పెద్ద ఎత్తున ఫ్లెక్సీ బోర్డను ఏర్పాటు చేశారు అందులో విద్యుత్తును ఆదా చేద్దాం... భావితరాలకు వెలుగునిద్దమంటూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే, ఈ నీతులు కేవలం సామాన్య ప్రజలకేనా..? మాకు వర్తించవా..? అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కనిపిస్తోంది. నంద్యాల తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలోని విఆర్ఓ కార్యాలయం ఎదుట శనివారం పట్టపగలే విద్యుత్ దీపం వెలుగుతున్న ఆఫ్ చేసే నాథుడే కరువయ్యాడు. అధికారులు వీఆర్వోలు ప్రాంగణంలో తిరుగుతున్న ఎవరికంటికి కనిపించకపోవడం విశేషం. ఒకవైపు సామాన్యుడు ఒక్క యూనిట్ విద్యుత్ ఆదా చేయడానికి కష్టపడుతుంటే, ప్రభుత్వ ధనంతో నడిచే కార్యాలయాల్లో ఇలాంటి నిర్లక్ష్యం తగదని స్థానికులు మండిపడుతున్నారు. "ర్యాలీలు చేసి బ్యానర్లు పట్టుకుంటే సరిపోదు.. ముందు ఆచరణలో చూపాలి" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా శత వసంతోత్సవాలు జరుపుకోవాలి

విశాలాంధ్ర – ప్యాపిలి : ఈనెల 26న ఘనంగా శత వసంతోత్సవాలు జరుపుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం లో నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని కావున పార్టీ కార్యాలయాల్లో ఈనెల 26న శత వసంతోత్సవాలు జరుపుకోవాలని వారు అన్నారు. మరి నూతన సంవత్సర సభ్యత్వ నమోదు గ్రామాలలో శాఖ కార్యదర్శి కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజాసమస్యలు అడిగి చెప్పటాల్సిన కార్యక్రమంలో ఎజెండా వివరించడం జరిగింది. పార్టీని గ్రామాలకు తీసుకెళ్లి మరింత ముందుకు తీసుకెళ్లాలని భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతోత్సవాలు సందర్భంగా వచ్చేనెల జనవరి 18ఖమ్మంలో ఐదు లక్షల జనంతో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ పేదలకు అండగా ఉండి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఉందని ప్రజా సమస్యల్లో ముందుండి ప్రజల సమస్యలు పరిష్కరించామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు మహేష్, వెంకటేశు, మండల సమితి సభ్యులు జె శ్రీనివాసులు ఎన్ నాగన్న రాము వలి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి బంగారు భవిష్యత్తుకు రెండు చుక్కలు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : 0–5 సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. నంద్యాల నూనెపల్లి ప్రాంతంలోని ఠాగూర్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జేసి కొల్లా బత్తుల కార్తీక్, రాష్ట్ర వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ 0–5 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు రక్షణ కల్పించాలన్నారు. ప్రతి చిన్నారి బంగారు భవిష్యత్తు కోసం రెండు పోలియో చుక్కలు తప్పనిసరని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లాలో 2 లక్షల 35 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రయాణాల్లో ఉన్న పిల్లల సౌకర్యార్థం బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో 46 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన అన్ని రకాల పోషకాహారం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పచ్చని పొలాలు బుగ్గిపాలు..!

- ▶▶విద్యుత్ టవర్ల లైన్‌తో రైతులకు అన్యాయం
- ▶▶పవర్ గ్రిడ్ అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలకు డిమాండ్
- ▶▶సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: పచ్చని పొలాలను నాశనం చేస్తూ పవర్ గ్రిడ్ అధికారులు కాంట్రాక్టర్లు విద్యుత్ టవర్లను ఏర్పాటు చేయడం ఏంటని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మండిపడ్డారు. రైతులను ఒప్పించి, తగిన నష్టపరిహారం చెల్లించిన తర్వాత హై టెన్షన్ లైన్ నిర్మాణ పనులు చేపట్టవలసిన కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. పంటలను నాశనం చేస్తూ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ పోలీసు రక్షణలో నిర్మాణ పనులు చేపడుతున్నారంటే ఎంత చట్ట వ్యతిరేకంగా వెళ్తున్నారో చూస్తేనే అర్థమవుతుందన్నారు. ఆదివారం మండలంలోని అబ్దుల్లాపురం గ్రామ పరిధిలో పవర్ గ్రిడ్ టవర్ల లైన్ నిర్మాణ పనులతో ధ్వంసమైన పంటలను బాధిత రైతులు, రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. బాధిత రైతుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభల ద్వారా రైతుల నుండి అభిప్రాయాలు తెలుసుకోకుండా టవర్లను టవర్లనుఏర్పాటు చేస్తున్నారని రైతులు తెలిపారు. సరైన నష్టపరిహారం చెల్లించకుండా పంటలను ధ్వంసం చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు బాధిత రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, వారి తరపున పోరాటం చేయడానికి సిపిఐ సిద్ధంగా ఉందని తెలిపారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. పోలీస్ రెవెన్యూ అధికారుల అండగా చూసుకొని టవర్ల కాంట్రాక్టర్లు రెచ్చిపోతున్నారన్నారు. మంత్రి బీసీ సమీప బంధువులమంటూ రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. టవర్ పడుతున్న రైతుకు రు 20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవితకాలం భూమిని కోల్పోతాడని టవర్ పడిన ప్రతి రైతుకు ప్రతి సంవత్సరం పంటనష్టం మేర పరిహారం చెల్లించాలన్నారు. రైతుల అభిప్రాయాలను ఉన్నత అధికారులు పరిగణంలోకి తీసుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరి వెంట రైతులు సర్పంచ్ నారాయణరెడ్డి, బాబు గౌడ్, రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, పుల్లయ్య,వేణుగోపాల్, వినయ్, రామ్మోహన్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు రెండు చుక్కలు

విశాలాంధ్ర – వెలుగోడు: పట్టణంలోని ఇందిరానగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమేరీ స్కూల్ నందు , వేల్పనూరు గ్రామం ఆరోగ్య కేంద్రం వద్ద ఆదివారం నిర్వహించిన 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పాల్గొని పిల్లలకు రెండు చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జహీర్ వలి , సులోచన, అక్రమ్ బాషా సూపర్ వైజర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు శేషిరెడ్డి, అబ్దుల్ కలాం,మోమిన్ రసూల్ , డా. జాకీర్ ,రఘుస్వామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణారెడ్డి , సూర్యనారాయణ పాల్గొన్నారు.

బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో ప్రారంభం

జ్యువెలరీ, ఆభరణాల ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : విభిన్నమైన భారతదేశ వివాహ వారసత్వాన్ని వేడుక చేసుకుంటూ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ డైమాండ్స్ తన కస్టమర్లతో ఘనంగా ఆవిష్కరించింది. మలబార్ గోల్డ్ డైమండ్స్ నంద్యాల షోరూం ప్రతిష్టాత్మకమైన ఆఫ్ ఇండియా షోను అద్భుతమైన బంగారం, రత్నాలు వజ్రాభరణాల ప్రత్యేకమైన కలెక్షన్లతో ఈ నెల 20 నుండి 28 వరకు ఆఫర్లు ఇవ్వడంతో పాటు ప్రతి ఆభరణంపై 30 శాతం తగ్గింపు ఇవ్వనున్నట్లు మల బార్ గోల్డ్, డైమండ్స్ మేనేజర్ సుధాకర్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 18 వరకు వివాహ ఆభరణాలపై క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన సందర్భంగా కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించినట్లు తెలిపారు. అన్ని బంగారం, అన్కట్ రత్నాల ఆభరణాల తరుగు చార్జీలపై 30 శాతం, వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఉంటుందని, ఈ ఆఫర్లను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ పేర్కొన్నారు. లాంచింగ్ కార్యక్రమనికి ముఖ్యతిథులుగా హాజరైన కస్టమర్లు శ్రీ విద్య తదితరులు మాట్లాడుతూ మలబార్ గోల్డ్ డైమండ్స్ అన్ని బ్రాంచిల నుండి జ్యులరీలను, వివిధ రకాల ఆభరణాలను కలెక్షన్ చేసి నంద్యాలలోని మల బార్ గోల్డ్ షోరూములో షో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ ప్యూరిటీ ఉంటుందన్నారు. కార్యక్రమం లో స్టోర్ హెడ్ మహిజ్, మార్కెటింగ్ సిబ్బంది మన్సూర్, కిషోర్‌లు పాల్గొన్నారు.

మల్లన్న అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం



విశాలాంధ్ర – శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల నిత్య అన్నప్రసాద పథకానికి హైదరాబాదుకు చెందిన కె.నాగ వెంకటేశ్వరరావు రూ.లక్ష 116 రూపాయలు విరాళంగా ఆదివారం అందించారు.ఈ విరాళాన్ని ఆలయ అధికారులు స్వీకరించి దాతకు స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలు ఇచ్చి ప్రోత్సహించారు.

వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలు వేలం

విశాలాంధ్ర – నందికొట్కూరు : నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ సూచనల మేరకు నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో ఈనెల 23న మంగళవారం ఉదయం 10:00 గంటలకు నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలు (09) వాటిని బహిరంగ వేలం వెయ్యబడునని ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు ప్రభుత్వ నిబంధనల మేరకు ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

ఎస్సైని జయప్పను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర – రుద్రవరం : మండల టీడీపీ నాయకులు యాదవ సంఘం అధ్యక్షుడు బందారు బాలరాజు ఎస్సై జయప్పను ఆదివారం మర్యాదపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో కలిశారు. రుద్రవరం మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జయప్పను కలిసి శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బందారు బాలరాజు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ డిపార్ట్మెంట్‌కు అందిస్తామని తెలిపారు. టీడీపీ నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

విశాలాంధ్ర–అవుకు: పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ యమున, డాక్టర్ నవీన్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలు 3910 మంది ఉన్నారని వీరిలో 37 బూతుల ద్వారా 3126 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని అన్నారు. ఈరోజు పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆపరేషన్ విజయవంతం

విశాలాంధ్ర –డోన్ : డోన్ మండల పరిధిలోని దొరపల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ కడుపు నొప్పితో తరచు బాధపడేది.వైద్యం కోసం డోన్ ప్రముఖ యశోద ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్ సుంకన్న ను కలిసింది. ఆయన స్కానింగ్ ద్వారా ఆమె కడుపులో కణతి లు ఉన్నట్లు గుర్తించారు. ఆదివారం డాక్టర్ సుంకన్న ఆధ్వర్యంలో...డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ బాల సారయ్యలు కలిసి నాగేశ్వరమ్మ మహిళకు కడుపులో 3.5 కేజీ గల కేజీల అండాశయ కణితితో పాటు 2.5కేజీల ఫైబ్రాడ్ గడ్డలు తొలగించారు.విజయవంతంగా ఆపరేషను చేసిన డాక్టర్లకు నాగేశ్వరమ్మ, ఆమె బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : చిన్నారులకు ప్రతి ఏటా పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు. పట్టణంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లో ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా చిన్నారులకు ఆమె పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత సమాజంగా మన దేశాన్ని తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ఒకటి నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయిపించాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి గోపాల్, ఎంపీడీవో నూర్జహాన్, అర్బన్ హెల్త్ సెంటర్ మెడి కల్ అధికారి నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగాల దస్తగిరి రెడ్డి, సూపర్వైజర్ శాంతి, ల్యాబ్ టెక్నీషియల్ శ్రీనివాసులు,ఫార్మాసిస్టు సంజీవ రాయుడులు పాల్గొన్నారు.

రెండు చుక్కలతో చిన్నారులకు బంగారు బాట

విశాలాంధ్ర –కొత్తపల్లి: రెండు చుక్కలతో చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేద్దామని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ తెలిపారు. ఆదివారం కొత్తపల్లి మండలంలో జరుగుతున్న పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలోని కొత్తపల్లి, గోకవరం, ఎర్ర మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పోలియో చుక్కలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమంలో వైద్యాధికారులు జబ్బీర్, దీపా నాగవేణి, గులాబ్షా, విజయేంద్ర, జుబేదా, వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

పోలియోను శాశ్వతంగా నిర్మూలిద్దాం

విశాలాంధ్ర – మిడుతూరు: 0–5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియోను శాశ్వతంగా నిర్మూలిద్దామని టిడిపి మండల కన్వీనర్ కాతా రమేశ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలో వేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య, ఏవో సురేష్ కుమార్, ఏపీవో సుబ్బయ్య,వైద్య సిబ్బంది, ఆశ, ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ సమస్యలపై ఉద్యమిస్తాం : పి.సుంకయ్య

విశాలాంధ్ర–డోన్ : డోన్ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, పట్టణ కన్వీనర్ మోట రాముడు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం స్థానిక డోన్ పట్టణంలోని కొండపేట, తారకరామ్ నగర్ సీపీఐ శాఖ సమావేశాలు శాఖ కార్యదర్శులు బి.మద్దయ్య ఎస్. అక్బర్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలో అనేక కాలనీలలో డ్రైనేజీ కాలువలు సరిగా లేక ప్రజలు మురుగులో దోమల బెడదతో చిన్న పిల్లలు, వృద్ధులు రోగాల బారినబడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాలకులు మాత్రం ఏసీ గదులకు పరిమితం కావడం సిగ్గుచేటని వారు అన్నారు. వీధులలో చెత్త పేరుకుపోయి కనీసం శుభ్రం చేసేటటువంటి పరిస్థితి కూడా నియోజకవర్గ కేంద్రమైన డోన్‌లో లేదంటే పాలకుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు నిద్ర వీడి ప్రజల ఇబ్బందులను సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే పట్టణ ప్రజలను కలుపుకొని ఆందోళన సిద్ధంఅవుతామని వారు తెలిపారు. ఈ సమావేశాల్లో సీపీఐ సీనియర్ నాయకులు పి.వెంకటేష్, కన్వీనర్ కమిటీ సభ్యులు ఎన్.కె రామమోహన్, ఎం.పుల్లయ్య, జి. అబ్బాస్, ఏపీ మహిళా సమాఖ్య నాయకురాలు వనం లక్ష్మి శాఖల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర – బనగానపల్లె రూరల్ : మండలంలోని ఫతేనగర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఆశ వర్కర్, సీపీఐ శివ ఆధ్వర్యంలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ మాట్లాడుతూ నేటి పిల్లలు రేపటి భవిష్యత్ అని ప్రతి ఒక్క పిల్లల తల్లి దండ్రులు బాధ్యత వహించి తమ పిల్లల గురించి ఆలోచన చేసి పోలియో చుక్కలు వేసి వేయించాలని సూచించారు. ఈ పోలియో చుక్కలు 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్ రామ తులసి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి టీడీపీ కృషి

విశాలాంధ్ర – శిరివెళ్ల : గతంలో పోలియో మహమ్మారి మన సమాజాన్ని పట్టి పీడించిందని చిన్నారులకు పెను శాపంగా మారి అంగవైకల్యానికి గురి చేసిందని అటువంటి పోలియో మహమ్మారిని ఈ సమాజం నుండి శాశ్వతంగా తొలగించేందుకు టీడీపీ కృషి చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నీటి సంఘం చైర్మన్ టిడిపి నేత సూర రామ పేర్కొన్నారు. బోయలకుంట్ల గ్రామంలో కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: పట్టణంలోని సంతపేటలో 4వ అంగన్వాడి సెంటర్‌లో 5 6,7 వార్డు పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తదనంతరం ఆయన అక్కడికి వచ్చిన పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో వర ప్రసాద్ రావు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

రెండు చుక్కలు జీవితాంతం రక్షణ

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్ : భవిష్యత్తు తరాల ఆరోగ్య రక్షణ కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సింగల్ విండో చైర్మన్ ఎ.షహబుదీన్ అన్నారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షులు జె.వేణుగోపాల్‌తో కలిసి ప్రారంభించారు.డాక్టర్ చిరంజీవి,స్టాఫ్ నర్స్ అరుణ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచి పర్యావరణాన్ని రక్షించాలి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ సెంటర్, నంద్యాల వారి అధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ గ్రీన్ రన్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, శ్రీరామచంద్ర మిషన్ నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్ సుజల, సెంటర్ కో ఆర్డినేటర్ అరవింద రాణిలు ర్యాలీని ప్రారంభించారు. శ్రీ రామచంద్ర మిషన్, న్యూక్లియస్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని మొక్కలను పెంచి పర్యావరణాన్ని రక్షించడం కోసం నంద్యాల ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ ఆఫీస్ నుంచి బయలుదేరి పద్మావతినగర్, శ్రీనివాస సెంటర్లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి,సంజీవనగర్ గేటు మీదుగా తిరిగి మున్సిపల్ ఆఫీస్ వరకు గ్రీన్ ర్యాలీ చేరుకుంది. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కల్పించి, వారిచే రిజిస్ట్రేషన్ చేయించినట్లు జిల్లా కో ఆర్డినేటర్ సుజల తెలిపారు.

అన్న వితరణకు విరాళం



విశాలాంధ్ర – పాణ్యం : మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికిదేవస్థానంకు ఆదివారం నిత్య అన్నదానం కోసం విరాళం రూ.69,116 రూపాయలు సమర్పించినట్లు ఆలయ అధికారి రామకృష్ణ ఆదివారం తెలిపారు. కర్నూలు పట్టణం చెందిన మోహన్ కుమార్ గాయత్రి దంపతుల కుమారుడు నాగ రిత్విక్ భక్తుడు స్వామి వారు తమ ఇంటి కావడంతో స్వామివారికి అన్నదాన కార్యక్రమానికి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారికి అభిషేక నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో కేంద్రాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి,మండల ప్రత్యేకాధికారి జగ్గయ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.పల్స్ పోలియో చుక్కలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని,బస్టాండులోకి వచ్చే ప్రతి బస్సును క్షుణ్ణంగా పరిశీలించి 0 – 5 సంవత్సరాల లోపు చిన్నారులుంటే తప్పక వారికి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ విజయ భారతి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, ఎంసీఓ రాజ్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర– కోవెలకుంట్ల : నేర ప్రవృత్తిని మానుకొని ప్రవర్తనతో మెలగాలి అనేక కేసుల్లో నిందితులుగా ఉన్న రౌడీ షీటర్ల కు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల పరిధిలోని రౌడీ షీటర్లు , పలు కేసుల్లో నిందితులుగా ఉన్న ముద్దాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నేరాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన సత్రానికి భారీ విరాళం

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన హిందూ సమ్మేళ కార్యక్రమంలో పట్టణ శివారులోని నంద్యాల రహదారిలో గల కాశిరెడ్డి నాయన అన్నదాన సత్రానికి మిట్టపల్లె గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి (చిన్నన్న) కుటుంబ సభ్యులు విరజానంద స్వామీజీ చేతులు మీదుగా రూ.10లక్షలు విరాళన్ని అన్నదాన సత్రం నిర్వాహకుడు సాంబశివ రెడ్డికి అందజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పిల్లల ఆరోగ్యానికి పోలియో చుక్కలు తప్పనిసరి

విశాలాంధ్ర బ్యూరో కర్నూలు : జిల్లాలో 0 నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు నగరం ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు కలెక్టర్ పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసి చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. 5 సం.లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యత అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 3 లక్షల 52 వేల మంది 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారన్నారు.. జిల్లాకు 6 లక్షల డోస్ లు రావడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో 1630 బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రయాణంలో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయుట కొరకు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ఒకవేళ ఎవరైనా ఈరోజు పోలియో చుక్కలు వేయించుకుని యెడల 22, 23 తేదీలలో డోర్ టు డోర్ వెళ్ళి మిస్ అయిన పిల్లలకు వైద్య బృందాలు పోలియో చుక్కలు వేసే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ రాజు, కార్పొరేటర్ పద్మలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రజా సమస్యల పోరాటానికి రాజులేని పోరాటం చేస్తామని సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 19, 20 తేదీలలో సీపీఐ కర్నూలు 17వ నగర మహాసభలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు సిపిఐ కార్యాలయం నుండి సి క్యాంప్ సెంటర్ వరకు ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ హాజరయ్యారని, రెండవ రోజు 20న శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మండపం నందు ప్రతినిధుల సభ జరిగినట్లు తెలిపారు. ఈ సభలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, 17తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. నగరంలో మంచినీటి సమస్య, రోడ్ల సమస్య ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, నిత్యాసర వస్తువులు, కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు అనేక సమస్యలపైన పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. నగర సమగ్ర అభివృద్ధి కొరకు ఈ మహాసభలో పలు తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగిందన్నారు.

నగర నూతన కమిటీ ఎన్నిక : నగర నూతన కమిటీని రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కర్నూలు నగర సిపిఐ కార్యదర్శిగా పి రామకృష్ణారెడ్డి,నగర సహాయ కార్యదర్శులుగా సి మహేష్, డి శ్రీనివాసరావు, జి చంద్రశేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా వి నాగరాజు, నల్లన్న,యూభద్ర, కుమారు, బీసన్న, ఈశ్వర్, వెంకటేష్, సురేష్,అన్వర్, గిడ్డమ్మ, భారతి, రామచంద్ర,అశోక్, ఆహ్వానితులుగా ఆర్. కిట్టును ఎన్నుకున్నారు. కౌన్సిల్ సభ్యులుగా 66మందిని, ఆహ్వానితులుగా ముగ్గురుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, చిన్నారులకు స్వయంగా పోలియా చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్న ఆయన, పోలియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్‌లో ప్రీ-క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - బళ్లారి చౌరస్తా : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలులో ప్రీ-క్రిస్మస్ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎమ్‌టిబీసీ, కర్నూలు సీనియర్ పాస్టర్ రేవ్.డా.కరుణ సాగర్ హాజరై ప్రత్యేక సందేశం అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది నిర్వహించిన నృత్య కార్యక్రమాలు, గాన ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేయగా, కార్యక్రమమంతా ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. అనంతరం రేవ్. డా. కరుణ సాగర్ గారు క్రిస్మస్ పండుగ ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రేమ, శాంతి, సేవాభావం ప్రతి ఒక్కరి జీవితంలో ఉండాలని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన అన్ని విభాగాల సిబ్బంది ,డా.విశ్వ కుమార్ (కన్సల్టెంట్ న్యూరో సర్జన్) మరియు డా.సృజన (కన్సల్టెంట్ రుమటాలజిస్ట్) ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మానవత్వం,ఐక్యత,సేవాభావానికి ప్రతీకఅని తెలిపారు.

పైసలు ఇవ్వనిదే.. ఫైలు కదలదు

- ▶▶ న్యూ ఎంట్రీకి ఏకంగా రూ. 4లక్షలు వసూళ్లు
- ▶▶ కుటుంబ సర్టిఫికెటుకు రూ.10వేలు వసూళ్లు
- ▶▶ ల్యాండ్ సీలింగ్‌లో పేరు మార్పుకు రూ. 2లక్షలు..!
- ▶▶ వేలల్లో వసూళ్లు చేస్తున్న వీఆర్వోలు
- ▶▶ మిగులు భూమి కనబడితే సెంటుకు రూ. వెయ్యి
- ▶▶ నిరక్షరాసులైన రైతన్నను రక్తం పీల్చేస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు

విశాలాంధ్ర - నందవరం : దేవుడు వరమిస్తే పూజారి కరుణించడం లేదు అన్న సామెత నిజంగా రెవెన్యూ శాఖకు వర్తిస్తుంది. సాక్షాత్తు రాష్ట్ర సీఎం చంద్రబాబు అవినీతి లేకుండా రైతులకు రెవిన్యూ సేవలు అందించాలని ఆదేశాలు ఇచ్చిన రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం ప్రతి పనికి రేటు కట్టి, డబ్బులు ఇవ్వకపోతే ఫైలుకు ముందుకు కదలని నానుడి నందవరం రెవెన్యూ కార్యాలయం తయారైంది. ఇబ్రహీంపురంలో ఇటీవల బదిలీ అయినా విఆర్ఓ ఓ రక్షణ శాఖలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబానికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేయడానికి ఏకంగా రూ.10వేల వసూలు చేసిన ఘనత రెవెన్యూ శాఖకే దక్కింది. అలాగే నందవరంలో దళిత కుటుంబానికి గతంలో ఇచ్చిన ల్యాండ్ సీలింగ్ భూమిని వేరే రైతు పేరునా ఆన్లైన్ చేయడానికి ఏకంగా రెవెన్యూ శాఖలో మండల స్థాయి ఉద్యోగి రూ.2లక్షలు తీసుకొని ఆన్లైన్ చేసారని, నందవరంలోనే తండ్రి మరణిస్తే కొడుకు పేరుపై ఆన్ లైన్ చేయడానికి ఏకంగా రూ.30వేలు వసూలు చేశారని విఆర్ఓపై ఆరోపణలు ఉన్నాయి. కనకవీడులో ఓ రైతు ఎప్పుడో భూమిని అమ్మితే, ప్రస్తుతం వేరే రైతు పేరుపై ఆన్ లైన్ చేయడానికి రూ. 16వేలు వసూలు చేశారని సమాచారం. హాలహర్విలో 18ఎకరాలకు కొత్త సర్వే నంబర్ ఎంట్రీకి 16మంది రైతుల నుండి ఆఫీసులోని పని చేస్తున్న ఓ ప్రయివేట్ వ్యక్తి ఏకంగా రూ.4లక్షలు వసూలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే హాలహర్విలో మరో రైతు నుండి 20ఎకరాలు పాసు పుస్తకం కోసం రూ. 45వేలు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే ముగతిలో భూ రీ సర్వే పూర్తి కావడంతో ఆ గ్రామాల్లోని మిగులు భూములు, అన్నదమ్ముల సమస్యలున్న భూములపై భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు సమాచారం. అలాగే మండలంలో చాలా గ్రామాల్లో అవినీతి ఎక్కువైందని, కానీ అవినీతిని కంట్రోల్ చేయాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతూ ప్రైవేటు వ్యక్తుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నేరుగా కొన్ని సందర్భాల్లో విఆర్ఓ ప్రమేయం లేకుండా ఆన్లైన్ చేశారనే సందర్భాలు కూడా కొక్కోలాలని విమర్శలు వినిపిస్తున్నాయి. నందవరం తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి పెచ్చు మీరిందని, అవినీతి అధికారులను పట్టుకునేందుకు ఏసీబి అధికారులు కార్యాలయంపై నిఘా ఉంచాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

నాకు ఎలాంటి సమాచారం లేదు

శ్రీనివాసులు, తహసీల్దార్



పై విషయాలపై నాకు ఎలాంటి సమాచారం లేదని, రైతులు ప్రైవేట్ వ్యక్తులు నమ్మకుండా నేరుగా వస్తే కచ్చితంగా పనిచేస్తామని, దానికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అధికారులు ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా నాకు సమాచారం ఇవ్వాలని, లేకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తహసీల్దార్ తెలిపారు.

సెమినార్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : రేపు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కర్నూలులో జరుగు సెమినార్‌ను జయప్రదం చెయ్యాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప కోరారు. ఆదివారం సీఆర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడి లేని సమ సమాజ నిర్మాణం కోసం భారత దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేకంగా పోరాటం చేసి సిపిఐ100 సంవత్సరాల ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా కర్నూల్‌లోని ఎస్టీయూ భవన్లో రేపు ఉదయం 11.00 గంటలకు ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో సెమినారు నిర్వహించబడు తుందన్నారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెంకటసుబ్బయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జే లలితమ్మ హాజరవుతున్నారన్నారు. వర్తమాన భారతదేశంలో రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు "అనే అంశంపై బోధించడానికి నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ అంజి రెడ్డి, "శతాబ్ది కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం కార్మిక హక్కుల పరిరక్షణ" అనే అంశంపై బోధించడానికి ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి. రాధాకృష్ణమూర్తి హాజరవుతున్నారని తెలిపారు. కర్నూలు నగర అధ్యక్షులు బి.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణారెడ్డి, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ.ఈశ్వర్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ డి. నల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

32 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్లో 1993 -94 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా 32 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. స్కూల్లో చిన్నతనంలో జరిగిన సంఘటనలను అనుభవాలను గుర్తు తెచ్చుకొని చిన్న పిల్లల వలె ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. అలనాడు చదువు చెప్పిన గురువులు రామకృష్ణ, జయమ్మ, జనార్దన్లను పూర్వ విద్యార్థులు పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ తమ దగ్గర చిన్నతనంలో చదవకున్న మాకు విద్యార్థులు ఈరోజు వివిధ స్థాయిలో అంటూ 32 ఏళ్ల తర్వాత కలుసుకొని తమను గుర్తుపెట్టుకుని కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్క రూ తమ తల్లిదండ్రులను, గురువులను మర్చిపోకూడదని సూచించారు.ఇలాగే కష్టసుఖాల్లో మిత్రులంతా కలిసిమెలిసి ఉండాలన్నారు.. అనంతరం నాలుగుపదల వయసు దాటిన పూర్వ విద్యార్థులంతా కలసి చిన్నపిల్లల వలే డాన్సులు చేస్తూ ఆనందంగా గడిపారు.. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫయాజ్, ఉపాధ్యాయులు రమేష్ నాయుడు, పూర్వ విద్యార్థులు స్వరూప్, గోనబావి గోపాల్ , రంగారెడ్డి, రాజేంద్ర, వెంకటేష్, అశోక్, చిన్న ఈరన్న, నకల రాజు, శ్రీనివాసన్,లక్ష్మన్న, మధు, వీరాంజనేయులు లలిత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఆదోని జిల్లా ఏర్పాటుకై పూర్వ విద్యార్థుల మద్దతు

విశాలాంధ్ర - ఆలూరు : ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు 1997-98 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆదోని జిల్లా సాధనకై చేపట్టిన ఉద్యమం 10వ రోజుకు చేరుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు దీక్ష శిబిరానికి చేరుకుని నిరాహార దీక్షలో పాల్గొంటూ ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు అనేది ఎలాంటి రాజకీయ డిమాండ్ కాదని, ఇది పూర్తిగా ప్రాంత ప్రజల న్యాయమైన హక్కు అని స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజ సహాబ్ మాట్లాడుతూ, ఆదోని జిల్లా సాధన కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామాంజనేయులు, కత్తి రామాంజనేయులు, చంద్రకాంత్ రెడ్డి, పూల రామంజి, చాపల గోపాల్, రంగన్న, పూర్వ విద్యార్థులు శేఖరు, మహబూబ్ బాషా, షేక్షావలి, వేమన్న, రమేష్ బాబు, చంద్రశేఖర్ గౌడ్, కే. రాంప్రసాద్ తదితరులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, ఉద్యమకారులు హాజరై దీక్షకు సంఘీభావం తెలిపారు. ఆదోని జిల్లా సాధన ఉద్యమం రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతూ ముందుకు సాగుతుండటంతో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

ఏపీ ఎన్జీవోస్ నగర అధ్యక్షులుగా ఎంసీ కాశన్న

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఏపీ ఎన్జీవోస్ నగర అధ్యక్షులుగా మూడవసారి ఎంసీ కాశన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నగర కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం కోలాహలంగా జరిగింది. నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల అధికారైన ఎమ్మిగనూరు అధ్యక్షులు మద్దిలేటి ఆధ్వర్యంలో ఎన్నికల నామినేషన్ల కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా కర్నూల్ నగర యూనిట్ కు 19పోస్టులకు గాను 19నామినేషన్లు మాత్రమే వచ్చినందున ఎకగ్రీవంగా నగర యూనిట్‌నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

ఏపీ ఎన్జీవోస్ నగర నూతన కమిటీ : కర్నూలు నగర యూనిట్ అధ్యక్షులుగా ఎంసీ కాశన్న, నగర కార్యదర్శిగా ఎం రామకృష్ణ, నగర కోశాధికారిగా హరికృష్ణ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎస్ సాయిరాం, కరిముల్లా, చలపతి, వరలక్ష్మి, రజని,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృపా సాగర్, సంయుక్త కార్యదర్శులుగా సుధాకర్ రెడ్డి, విజయ్ కృష్ణ, వివి. ప్రవీణ్ కుమార్, టి సురేష్, లక్ష్మీ నరసయ్య,ప్రమీల రాణి,సభ్యులుగా నాగ కిషోర్, మోహన్, మద్దయ్య తదితర 19మంది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా హడా కమిటీ చైర్మన్ నాగరాజు, అబ్జర్వర్ కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా కార్యదర్శి జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జోరు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో కూటమి ప్రభుత్వం రూ.95లక్షలతో అభివృద్ధి పనులు,సీసీ రోడ్డులు, డ్రైనేజీ పనులు జోరు జరుగుతున్నాయి.దాదాపు గాజులదిన్నె గ్రామంలో రూ.95లక్షల రూపాయలు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తీపాటీ నాగరాజు నిధులు మంజూరు చేశారు. గాజులదిన్నె గ్రామంలో, ఎంపీ బస్తీపాటి నాగరాజు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి సహకారంతో రూ.95లక్షల రూపాయలతో సీసీ రోడ్డులు, డ్రైనేజీ పనులతో గాజుల దిన్నె గ్రామంలో రూపురేఖలు మారనున్నాయి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి సహకారంతో జలజీవన్ పైప్ లైన్లు, ఇంటి నీటి కోళ్లాయిలు కూడా మంజూరు అయ్యాయి. రూ.10 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు పూర్తి చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. గాజులదిన్నె గ్రామ టిడిపి నాయకులు రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.రామకృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షులు బి.చంద్ర, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ బి.ప్రభాకర్,గ్రామస్తులు ఎంపీ బస్తీపాటి నాగరాజు, ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - పత్తికొండ: పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం కమలా కళానికేతన్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సవప్ప గారి ఈరన్న రచించిన జనజీవన స్రవంతి పుస్తకావిష్కరణ కార్యక్రమం జనప్రియ కవి ఏలూరు ఎంగన్న అధ్యక్షతన లైబ్రేరియన్ విశ్వనాథ్ రెడ్డి, రామ్ కుమార్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరేగా కవి ఎంగన్న మాట్లాడుతూ సవ్వప్ప గారి ఈరన్న 75 సంవత్సరాల వయసులో 75 వ పుస్తకం తీసుకురావడం, పుస్తకంలో పొందుపరిచిన విషయాలు సమాజాన్ని జాగృతం చేసే ఎన్నో విషయాలు అనేకం ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎల్సిహెచ్ సుధాకర్, శిరీష, శశాంక్ మౌళి, వెంకటేశ్వర యాదవ్ కళాకారులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కార్మికులు, నిరుపేదలకు అండగా సీపీఐ

విశాలాంధ్ర-గూడూరు: కార్మికులు, నిరుపేదలకు సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉంటూ వారి హక్కుల సాధన పోరాటాలు చేస్తుందని సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి.కృష్ణ, డి.శేష్ కుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలో సీపీఐ మండల కార్యదర్శి బీడీల శ్రీనివాసులు అధ్యక్షతన సీపీఐ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కృష్ణ, శేషు కుమార్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26న శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, కార్మికులు, ప్రజా సంఘాలు సిపిఐ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు ఓబులేసు, ఆటో బాలు, ఏటియుసి మండల కార్యదర్శి విగ్నేష్, అంజి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గడపలలో సంబరాలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: టీడీపీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన గుడిసె ఆదికృష్ణమ్మ నివాసంలో సంబరాలు మిన్నంటాయి. ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జిల్లా నూతన అధ్యక్ష,కార్యదర్శుల నియామకాలు విడుదల చేశారు. కర్నూలు జిల్లా అధ్యక్షురాలుగా గుడిసె ఆది కృష్ణమ్మ ఎన్నిక కావడం పట్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ బలోపేతానికి గుడిసే ఆధి కృష్ణమ్మ చేసిన కృషికి ఫలితంగా పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వడం జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఆమె నివసంలో తెలుగు తమ్ముళ్లు చేపట్టిన సంబరాలు ఎన్నంటాయి.కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టిడిపి సీనియర్ నాయకులు శ్రీరాములు, రామకృష్ణ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏసీ.శ్రీకాంత్ రెడ్డి,వడ్డెమన్ గోపాల్, మల్లి, మురళి,కపటి మాదేవా, మారుతి,రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి : సిపిఐ



విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని గూడూరు ఎస్సై రాజకుల్లాయప్పకు సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇటీవల గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైను ఆదివారం సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణ,శేష్ కుమార్ సిపిఐ మండల కార్యదర్శి బీడీల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భం గా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యతో పాటు ఇతర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నానని ఆయా పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఓబులేసు,విగ్నేసు,బాలు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు దేశాన్ని తాకట్టు పెట్టిన బీజేపీ

విశాలాంధ్ర - చిప్పగిరి : దేశంలో పెరుగుతున్న ప్రజావ్యతిరేక విధానాలు, ఫాసిస్టు ధోరణులకు అడ్డుకట్ట వేయాలంటే వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దిగూరి రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరి, నేమకల్లు గ్రామాలలో సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుదిగూరి రాజా సాహెబ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి వి.రంగన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దిగురి రాజా సాహెబ్ మాట్లాడుతూ సీపీఐ వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 26న శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ ప్రజాసంఘాల నాయకులు, సి.రాముడు,మేస్త్రి సిద్దన్న, వెంకన్న, నాగేశ్వరరావు,లక్ష్మీకాంత,ఉరుకుందు సత్యన్న,పెద్దన్న, సోమశేఖర్, నేమకల్లు సిపిఐ నాయకులు సత్తార్,తిక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం దారులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: గొర్రెల పెంపకం దారులను ఆదుకోవాలని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కారన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండలం లోని చిన్నహుల్తి బ్రిడ్జి దగ్గర ప్రమాదవశాత్తు గొర్రెల మందను లారీ ఢీ కొట్టగా 15 గొర్రెలు మృతి చెందడం జరిగింది. సంఘటనా స్థలానికి చేతి వృత్తిదారుల సమాఖ్య ప్రతినిధి బృందం మృతి చెందిన గొర్రెలను పరిశీలించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎం. కారన్న మాట్లాడుతూ లారీ ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల పెంపకం దారులకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గొర్రెల, మేకల పెంపకం దారులను ఆదుకునేందుకు రాష్ట్ర బడ్జెట్లో 2500 కోట్లు నిధులు కేటాయించి, కార్పొరేషన్ల ద్వారా ఎటువంటి పూచికత్తు లేకుండా 90% సబ్సిడీ తో రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి, సిపిఐ ఎంపీటీసీ సభ్యులు పెద్ద ఈరన్న, నాయకులు మాదన్న, నాగరాజు, సిద్ధ లింగప్ప, నరసింహులు లక్ష్మన్న, రంగన్న,తదితరులు పాల్గొన్నారు.

రహస్య ఓటింగ్‌కి ఎందుకీ భయం..?

- కలెక్టర్, పీడీ అయితేనేమి.. మా మాటే వినాలి..!
- బంధుప్రీతి.. రాజకీయ జోక్యంతో నిలిచిన వివోఏ ఎన్నికలు
- ఓటింగ్‌ను అడ్డుకున్న టీడీపీ డైరెక్టర్
- రగిలిన పొదుపు లీడర్లు, మహిళలు

విశాలాంధ్ర - ఆస్పరి : ఓటింగ్ పెడితే మేము ఓడి పోతాం... మా ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మా మాటే వినాలి..! ఇది సంగమేశ్వర గ్రామైక్య సంఘం వివోఏ ఎన్నికల సమావేశంలో టీడీపీ నాయకుడు, సొసైటీ డైరెక్టర్ సంజన్న, జనసేన నాయకుల నోటి నుంచి వచ్చిన మాటలు. రెండోసారి కూడా రాజకీయ జోక్యంతో ఎన్నికలు నిలిచిపోవడం వెనుక దాగి ఉన్న రహస్యం ఏమిటి..? ఎందుకు రహస్య బ్యాలెట్‌కు ఇంత భయం..? అన్నది ఇప్పుడు ఆస్పరి మండలమంతా చర్చనీయాంశం.

▶▶డిఫాల్టర్ గ్రూపు అభ్యర్థిని గెలిపించాలన్న పట్టు

ఎస్.హెచ్.జి మహిళా లీడర్లు స్పష్టంగా చెబుతున్నారు. వివోఏ పదవికి పోటీలో ఉన్న ఒక ముఖ్య అభ్యర్థి డిఫాల్టర్ ఎస్.హెచ్.జి గ్రూపుకు చెందిన వారు. గత ఐదేళ్లకు పైగా బ్యాంక్ పొదుపులు చేయలేదు, లోన్ రీపేమెంట్లు కట్టలేదు. అలాంటి గ్రూపు నుంచి వచ్చిన మహిళను వివోఏగా ఎంపిక చేయించాలన్నది వివో అధ్యక్షురాలు రంగవేణి పట్టు. కారణం బంధుప్రీతి. రహస్య ఓటింగ్ జరిగితే ఆమె ఘోరంగా ఓడిపోతుంది. క్రమం తప్పకుండా రీపేమెంట్లు చేసే మా సంఘాలు ఆమెకు ఓటు వేయము. అందుకే చేతులెత్తే విధానం లేదా మా ఇష్టానుసారం నియమించుకోవాలని బెదిరింపులు, గొడవలు అని ఒక సీనియర్ ఎస్.హెచ్.జి లీడర్ ఆవేదనతో చెప్పారు.

▶▶వివోఏ పదవి అంటే... నిధులపై నియంత్రణ!

వివోఏ అయితే సంఘాల ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ లింకేజీలు, ప్రభుత్వ సబ్సిడీలు, లోన్ల పంపిణీపై పూర్తి అధికారం ఉంటుంది. డిఫాల్టర్ గ్రూపుకు చెందిన వ్యక్తి ఈ పదవి చేపడితే తమ ఆర్థిక అక్రమాలు కప్పిపుచ్చుకోవచ్చు బంధువులకు, సొంత వర్గానికి అనుకూలంగా నిధులు మళ్లించ వచ్చు. క్రమశిక్షణగా ఉన్న సంఘాలపై ఒత్తిడి తెచ్చి వసూళ్లు సులభతరం చేసుకోవచ్చు. అందుకే రహస్య ఓటింగ్‌కు ఇంత భయం అని ఎస్.హెచ్.జి గ్రూపు లీడర్లు, మహిళలు ఆరోపిస్తున్నారు.

▶▶కలెక్టర్ అయితేనేం... మా మాటే వినాలి

శనివారం స్త్రీశక్తి భవనంలో 29 ఎస్.హెచ్.జి ల లీడర్లు హాజరయ్యారు. ప్రార్థన, సమావేశం అనంతరం వెలుగు ఏపీఎం జనార్ధన్ ఎన్నికల విధానాన్ని వివరించారు. మొదట చేతులు ఎత్తే విధానం ప్రతిపాదించగా, ఎస్.హెచ్.జి లీడర్లు రహస్య ఓటింగ్ విధానం ద్వారా ఎన్నిక నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. వెలుగు అధికారులు రెండు బాక్స్ లను ఓట్లు వేయడానికి సిద్ధం చేశారు. ఎస్.హెచ్.జి మహిళా లీడర్లు క్యూ లైన్ లో నిలిచి ఉన్నారు. అప్పుడే టిడిపి నాయకులు సొసైటీ డైరెక్టర్ సంజన్న సమావేశంలోకి దూసుకొచ్చి మా ప్రభుత్వం ఉంది కాబట్టి మేము చెప్పినట్టు చూడాలి అంటూ అధికారులపై అరుపులు, బెదిరింపులు. వివో అధ్యక్షురాలు రంగవేణి కూడా భర్తకు మద్దతుగా నిలవడంతో వాతావరణం ఉద్రిక్తమైంది. మహిళలను అసభ్యంగా దూషించడంతో ఆగ్రహించిన ఎస్.హెచ్.జి లీడర్లు వివోఏ ఎన్నిక మా హక్కు.. రాజకీయ పార్టీలకు ఇక్కడ చోటు లేదు! అంటూ నినాదాలు చేసి బయటకు వచ్చేశారు.

▶▶గతంలోనూ... ఇప్పుడూ... అదే పాత కథ

గతంలో కూడా ఇదే కారణాలతో ఎన్నికలు అడ్డుకున్నారని, ఇప్పుడు మళ్లీ అదే డ్రామా పునరావృతమవుతోందని మహిళలు ఆగ్రహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓడిపోతామని ముందే ఒప్పుకుంటే, ఎందుకీ బెదిరింపులు, ఎందుకీ రాజకీయ జోక్యం అని వారు ప్రశ్నిస్తున్నారు.

న్యాయం కోసం పోరాటం : సీపీఐ

రాజకీయ ఒత్తిడి లేకుండా రహస్య ఓటింగ్ ద్వారానే ఎన్నికలు జరిపించాలని మహిళలు కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీలను డిమాండ్ చేస్తున్నారు. సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏఐటీయూసీ నాయకుడు కృష్ణమూర్తి స్పష్టంగా హెచ్చరించారు. పొదుపు మహిళల హక్కులపై జరిగిన ఈ దాడిని సహించబోము. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి న్యాయమైన ఓటింగ్ జరిగేలా చూస్తాం. ఒక చిన్న గ్రామ సంఘం ఎన్నికలు... కానీ దాగి ఉన్నది అధికార దుర్వినియోగం, బంధుప్రీతి, ఆర్థిక అనియతతల రక్షణ. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని అనేక గ్రామాల్లో జరుగుతున్న స్త్రీ శక్తి సంఘాలపై రాజకీయ ఆధిపత్య పోరాటానికి ప్రతిబింబం.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 22, డిసెంబరు 2025

ఉద్యోగులను సస్పెండ్ చేస్తే ఉద్యమ బాట పడతాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు రూరల్ : ఆదివారం స్థానిక రాజేశ్వరి హెూటల్ మీటింగ్ హాల్ నందు ఆర్టీసీ ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పోలిశెట్టి దామోదర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి ప్రవేశపెట్టిన స్త్రీ-శక్తి పథకాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది అంకితభావంతో అనుక్షణం బస్సులు కండీషన్ బాగులేక పోయినా, టిమ్స్ సరిగా చార్జింగులు కాకుండా ఇబ్బంది పెడుతున్నా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు ఆర్టీసి వి.సి , యం.డి శ్రీ.ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు సిబ్బంది పనిచేస్తుంటే ఈ పథకం అమలు లో రోజు వారి డ్యూటీల్లో కండక్టర్లు, డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులుపైన గాని, పెరుగుతున్న తీవ్రమైన పని ఒత్తిడిని పట్టించు కోవడంలేదు.. సరికదా ఆర్టీసి తనిఖీ అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ విధి నిర్వాహణలో జరుగుతున్న చిన్నచిన్న పొరపాట్లను క్షమించకుండా కండక్టర్లపై కేసులు రాస్తుంటే డిపో మేనేజర్లు నిజానిజాలను పరిశీలించకుండా వాటిని ఆదారంగా చేసుకొని సస్పెండ్లు చేయడం,తీ వ్రమైన పనిష్ మెంట్లు ఇస్తున్నారని ఇలా అయితే భవిష్యత్ లో కండక్టర్లు, డ్రైవర్లు డ్యూటీలు చేయడమే కష్టం అవుతుందని ఇప్పటికైనా సరే స్త్రీ-శక్తి పథకం కేసుల్లో అధికారులు సస్పెండ్లు చేసే విధానాలు మానుకోక పోతే భవిష్యత్ లో ఉద్యోగులంతా ఉద్యమాల బాట పట్టక తప్పదని ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మిగనూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై సీతారామ రెడ్డి గారు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ విశ్వనాథరెడ్డి పెద్దకడబూరు మండల పురుషోత్తం రెడ్డి కర్నూలు జిల్లా ఇ.యు రాష్ట్ర కార్యదర్శి కె.మద్దిలేటి, పి.ఏ.మజీద్ మరియు కర్నూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హెచ్.రంగస్వామి, ఏ.వి.రెడ్డి తో పాటు సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న ఏఐటీయూసీ నాయకులు తిమ్మ గురుడు జిల్లాలో ఉన్న జోన్, జిల్లా మరియు కర్నూలు 1, 2 ,ఆదోని, పత్తికొండ నాయకులు అధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు.

మెగా-మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణ ప్రజలకు నాణ్యమైన సరుకులను ఒకే చోట అందించాలనే లక్ష్యంతో టీటీడి రోడ్డులోని జివి మాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన "మెగా-మార్ట్ సూపర్ మార్కెట్" (3వ బ్రాంచ్) ఆదివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను, నాణ్యమైన బ్రాండెడ్ ఉత్పత్తులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం అభినందనీయమన్నారు. మెగా-మార్ట్ నిర్వాహకులు వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ తమ మూడవ బ్రాంచ్‌ను ప్రారంభించడం వారి సేవలకు నిదర్శనమన్నారు. అత్యాధునిక వసతులు, విశాలమైన పార్కింగ్, కస్టమర్ ఫ్రెండ్లీ సర్వీస్‌తో ఈ సూపర్ మార్కెట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో మెగా-మార్ట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు నాగరాజు, హరి నారాయణ, మూలమట్టం దేవస్థానం చైర్మన్ పసుపులేటి నారాయణ,టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ కృపాకర్, కామిని మల్లికార్జున, అశోక్, జోసఫ్, మిద్దె ఉసేని, జైలాన్, ప్రదీప్, జార్జ్, శరత్, గోవింద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కంఠస్థ పోటీలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ ఆధ్వర్యంలో 11వ రాష్ట్ర బాల, బాలికల దివ్య ఖుర్ఆన్ కంఠస్థ ఫైనల్ ప్రతిభా పోటీలు జిల్లా కోఆర్డినేటర్ హాఫీజ్ షోయబ్ జమాన్ అధ్యక్షతన స్థానిక అంటికోట మస్జిద్ లో జరిగాయి. జమాఅతె ఇస్లామీ హింద్, నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ ముఖ్య అతిథిగా హాజరై బాల, బాలికలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు పంపిణి చేసారు. విజయం సాధించిన పిల్లలకు 20, 15, 10 వేల బహుమతులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సిఎం జక్రియా, మౌలానా అబ్దుల్లా, మౌలానా హుసేన్, మౌలానా ముజీబ్ ఉమ్రీ, హాఫిజ్ అబ్దుల్ వాహిద్, హాఫీజ్ తయ్యిబ్, హాఫీజ్ రియాజ్ వ్యవహరించారు.

సనాతన ధర్మాన్ని ప్రతి హిందువు పాటించాలి

విశాలాంధ్ర-అవుకు: సనాతన ధర్మాన్ని ప్రతి హిందువు పాటించాలి అని పేరు సోమల పీఠాధిపతి రామ్మోహన్ స్వామి అన్నారు. అవుకు పట్టణంలోని కేబీఎస్ పాఠశాల ఆవరణంలో జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి ప్రారంభమైన హిందూ సమ్మేళన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగి సభాస్థలి అయిన కేబీఎస్ పాఠశాల వద్దకు చేరుకుంది. అనంతరం జరిగిన సభలో పేరు సోమల పీఠాధిపతి రామ్మోహన్ స్వామి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందువులందరూ ఐకమత్యంగా ఉండి ఏకతాటిపై నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడం సతీష్, మేడం రవిశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, పుల్లయ్య, బాలరాజు హిందూ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

హిందువులు ఐక్యంగా ఉండాలి

విశాలాంధ్ర- బనగానపల్లె: హిందువుల ఐక్యంగా ఉండాలి మనమంతా ఒకటే అనే భావన కలిగి ఉండాలని కడప బ్రహ్మంగారిమఠం అచలానంద ఆశ్రమం విరజానంద స్వామిజి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు గాలి మద్దిలేటి రెడ్డి, హిందూ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి , కర్నూల్ ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ సురేంద్ర, కర్నూలు హిందీ అధ్యాపకురాలు పార్వతి, నిర్వహణ కమిటీ సభ్యులు టంగుటూరి సీనయ్య, మల్లారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి , మాధవరెడ్డి, దొనపాటి యాగంటి రెడ్డి, వినాయక్ రెడ్డి, తులసి రెడ్డి , బెడుదల మహేశ్వర్ రెడ్డి, గద్దం నాగేశ్వర్ రెడ్డి, మహిళలు హిందూ సోదరులు వేలాదిగా పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించడంలో నిర్లక్ష్యం వహించవద్దు

విశాలాంధ్ర- కర్నూలు సీటీ : పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించే కార్యక్రమంలో కల్లూరు చింతల ముని దేవస్థానం దగ్గర పోలియో బూత్‌లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైజర్ జిల్లా న్యాయ సేవా అధికారిక సంస్థ చిల్డ్రన్ లీగల్ సర్వీస్ యూనిట్ మెంబర్ ఇండియన్ నేషనల్ పోలియోప్లస్ కమిటీ అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ సభ్యులు లయన్ త్రినాథ్ కుమార్, లయన్ నాగ స్వామి నాయక్ ఆశా వర్కర్ డి.శారద, అంగన్వాడీ వర్కర్ బి.వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు స్థానిక యస్. ఎ.పి క్యాంప్ సి.ఆర్.ఆర్. మునిసిపల్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో కౌన్సిలింగ్ ఇవ్వడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కౌన్సిలింగ్ క్లాస్‌కు 116 మంది హాజరయ్యారని, పాఠశాల కు సక్రమంగా హాజరు కాని 13 మంది విద్యార్థులను గుర్తించామని, వారు 100% హాజరు అయ్యేలా చర్యలు తీసుకొని వారికి కౌన్సెలింగ్ ఇస్తామని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత కోసం కృషి చేస్తామని తెలిపారు. 2024 వ సంవత్సరం లో 10వ తరగతి పరీక్షలల ఫలితాలలో జిల్లాలో చివరి స్థానంలో ఉన్న పాఠశాలల్లో చదువులో వెనుక బడిన విద్యార్థుల ను గుర్తించి సెట్కూరు - జిల్లా యువజన సంక్షేమ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ కౌన్సిలర్లు మరియు ఇతర నిష్ణాతులైన సైకాలజిస్ట్ - కెరీర్ కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి 100% ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలియ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని తరిమికొడదాం

విశాలాంధ్ర - హొళగుంద: పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,కో కన్వీనర్ జాకీర్,మండల మైనారిటీ అధ్యక్షుడు మోయిన్,టౌన్ ఉపాధ్యక్షులు జమాపుర సురేష్,బిజెపి నాయకులు చిదానంద,ప్రసాద్,బూత్ కన్వీనర్లు తాహెర్,వలి బాషా,నాయకులు సింగాపురం ఈరప్పతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక 4 వ వార్డు లో ఏర్పాటు చేసిన పోలియో బూత్ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి,ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు జిల్లా క్రీడాకారులు

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 27 నుంచి 30 వరకు జార్ఖండ్ లోని రాంచీలో జరగబోయే 50వ జాతీయస్థాయి సబ్ జూనియర్ అండ్ జూనియర్ పోటీలకు జిల్లా నుంచి 8 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.ఆదివారం కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయకుమార్,రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, జిల్లా యోగా సంఘం ఉపాధ్యక్షులు సాయి కృష్ణతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు 125 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయస్థాయిలో జిల్లాకి అధికారులు ప్రతిభ చూపి పథకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం విజయకుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో యోగా క్రీడాభివృద్ధికి సంఘ నాయకులు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జిల్లా యోగా సంఘం సభ్యుల పాత్ర కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ రమణారెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్, జిల్లా యోగా సంఘం ప్రధాన కార్యదర్శి మునిస్వామి,కోశాధికారి విజయకుమార్,సభ్యులు గణేష్,భాస్కర్ రెడ్డి, రవికుమార్,అశోక్ రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నిండు ప్రాణానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పసిపిల్లల నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రశ్సాత్మకంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే ప్రభుత్వ హెల్త్ అధికారులు సమక్షంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అలసంద గుత్తి గ్రామంలో అంగ న్వాడీ కార్యకర్తలు సోమక్క, మద్దమ్మ,ఆశ వర్కర్లు గీతావాని,మహాలక్ష్మిల సమక్షంలో ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మీడియాతో మాట్లాడుతూ జీరో నుంచి ఐదేళ్ల లోపు పిల్లలు ఆరోగ్య వంతంగా ఎదిగెందుకు పోలియో చుక్కలు ఎంతగానో అవసరం అవుతాయన్నారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కర్నూల్ హాస్పటల్ సూపరిడెంట్ భాస్కర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని క్రిష్ణగిరి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో మండలంలో 96.77శాతం పోలిచుక్కలు వేశారన్నారు. పోలియో చుక్కలు పిల్లల ఆరోగ్యవంతనికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ వరప్రసాద్, వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు , మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎనర్జీ కన్జర్వేషన్ షార్ట్ వీడియో కాంపిటీషన్ బహుమతి సాధించిన గురురాజ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఎనర్జీ కన్జర్వేషన్ వీడియో కాంపిటీషన్ నందు శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించి నట్లు స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వరుసగా రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించిన ఏకైక పాఠశాలగా శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ చరిత్ర సృష్టించిందని, విజయవాడలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్, ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ చైర్మన్ ఎస్. నాగలక్ష్మి, మేనేజింగ్ డైరెక్టర్ ఏపీ జెన్కో సీఈవో పుల్లారెడ్డి విజేతులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఎనర్జీ సంరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తూ సమాజానికి సందేశం ఇచ్చే వినూత్న ఆలోచనలతో రూపొందించిన వీడియో జూరీ సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు పాటించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: బనగానపల్లె పట్టణంలోని జి.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ నందు హిందూ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. హిందూ సమ్మేళనం కార్యక్ర మానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి , వైఎస్ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి కి బనగానపల్లె మండల హిందూ సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రామిరెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు పాటించాలని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శ్రీశ్రీ విరజానంద స్వామి అచలానంద ఆశ్రమం, బ్రహ్మంగారి మఠం, కడప జిల్లా వారు గౌరవ అతిథి గా శ్రీమతి యం.పార్వతి హిందీ అధ్యాపకురాలు, కర్నూలు. ప్రధాన వక్త సురేంద్ర, విభాగ్ ప్రచారక్, కర్నూలు వారు, గాలి మద్దిలేటీ రెడ్డి, లాయర్ మాధవ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కల కార్యక్రమంలో ఎన్ఎండి ఫయాజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణ 4వ వార్డు పరిధిలోని పీపుల్స్ రిక్రియేషన్ క్లబ్, రవికిండర్ గార్డెన్ స్కూల్ నందు ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగప్రసాద్, రోటరీ క్లబ్ మాజీ ఛైర్మన్ కందుకూరి శ్రీరామ్మూర్తి, టీడీపీ ఇంచార్జి షేక్ మజీద్, ఖాజా హుస్సేన్, నాగనంద్, సోహైల్, షఫియుల్లా, ఖాదర్ బాషా, కలాం, నవనంది రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : ప్యాపిలి: పట్టణ ప్రజలురోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఎస్సై నాగార్జున అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఎక్కువగా ఉన్నాయని ఆర్టీసీ బస్టాండు నందు నందు ఆర్టీసీ బస్సులు వస్తూ పోతూ రాకపోకలు ఉంటాయని ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడతారని కావున వీటన్నిటిని ప్రజలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలందరూ ప్రజలందరూ సహకరించాలని ఆయన అన్నారు. ప్రమాదంలో ప్రజలందరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని బస్టాండ్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సరైన పత్రాలు లేని 25 బైక్‌లను గుర్తించి స్టేషన్‌కు తరలించామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దివ్యాంగులకు నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఆదివారం సంఘం కార్యాలయంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కశెట్టి వేణుమాధవ్, కశెట్టి చంద్రశేఖర్, శిరిగిరి రమేష్‌ల సౌజన్యంతో ఇద్దరికీ వినికిడి యంత్రాలు, ఒక చక్రాల కుర్చీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత పాతిక సంవత్సరాలుగా దివ్యాంగులకు నిరంతర సహకారం కొనసాగిస్తున్నారని, దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు,కార్యదర్శి భాస్కరరెడ్డి, కోశాధికారి జనార్దన్,జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీవి రమణయ్య, కార్యాలయ కార్యదర్శి మధు, నిర్వాహక కార్యదర్శి వీరభరతుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోలో వొకేషనల్ విద్యార్థినులు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు కర్నూలు నగరంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కర్నూలు బీ-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.పీ.హెచ్.డబ్ల్యు (ఎంపిహెచ్ డబ్ల్యు) గ్రూప్ విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంలో, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో కళాశాల విద్యార్థినులు తమ సేవలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థినులు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని , తాను కూడా కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతం లోని ఓల్డ్ శాంతి నికేతన్ స్కూల్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ వాణి ప్రసన్న, సుజాత, సోమేష్ , జసింత తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను పగడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర - కోడుమూరు : పల్స్ పోలియోను పగడ్బందీగా నిర్వహించాలని స్టేట్ పల్స్ పోలియో మానిటరింగ్ ఆఫీసర్,అడిషనల్ డైరెక్టర్ (ఎంసిహెచ్) డాక్టర్ అనిల్ కుమార్ వైద్య సిబ్బందికి సూచించారు.ఆదివారం కోడుమూరు మండలంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్టేట్ పల్స్ పోలియో మానిటరింగ్ ఆఫీసర్, అడిషనల్ డైరెక్టర్ (ఎంసిహెచ్) డాక్టర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడెమియాలజిస్ట్ వేణుగోపాల్ యాదవ్,రాష్ట్ర ఫార్మసీ మేనేజర్ గిరిధర్ యాదవ్,కో-లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న,ఆరోగ్య విస్తరణ అధికారి కృష్ణమోహన్,హెల్త్ సూపర్వైజర్ కమాల్ సాహెబ్,టీడీపీ మైనార్టీ నాయకులు చిల్లబండ భాష, ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళకు సబ్సిడీ కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు సంస్థ సీఈవో అంజి స్వామి, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగడు, ప్రాజెక్ట్ డైరెక్టర్ మహేష్ దేవేందర్ గౌడ్ తెలిపారు. ఆదివారం మండలంలోని చనుగొండ్ల గ్రామంలో 25 మంది మహిళలకు సబ్సిడీ కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సీఈఓ మాట్లాడుతూ మహిళల ఉపాధితో ఆర్థికంగా ఎదగాలన్నదే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. 50 శాతం సబ్సిడీతో 7వేలకే కుట్టు మిషన్లను మహిళలకు పంపిణీ చేసినట్లు వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గిడ్డయ్య, రానారెడ్డి, జగన్ గౌడ్, సోమనాథ్ రెడ్డి, రామాంజనేయులు, రంగడు, వేణు, గోవిందు, మహేంద్ర తదితరులు ఉన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి

విశాలాంధ్ర - నందవరం : 5 సంవత్సరాల వయసులోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవ రావు దేశాయ్, టిడిపి మండల అధ్యక్షులు కాసిం వలి, మార్కెట్ మాజీ డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి, కనకవీడు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్నలు అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులకు కచ్చితంగా పల్స్ పోలియో వేయించాలని, ఆదివారం వేయించని వారు కచ్చితంగా 23, 24 తేదీలలో పోలియో చుక్కలను పిల్లలకు వేయించాలన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : గ్రామీణ ప్రాంతాల్లో జరిగే క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదార్యాన్ని పెంచుతాయని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదార్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి 20,016 రూపాయలు, ద్వితీయ బహుమతిగా వైసీపీ తాలూకా యువజన విభాగం అధ్యక్షులు నరవ రాజశేఖరరెడ్డి 10,016 రూపాయలు, తృతీయ బహుమతిగా మాజీ ఎంపిటిసి సభ్యులు యల్లప్ప 5,016 రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘురామ్, నాయకులు గజేంద్ర రెడ్డి,విజయేంద్ర రెడ్డి, బ్రహ్మయ్య, కడబూరి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆదోనిని జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర - నందవరం : అత్యంత వెనకబడిన ఆదోని ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆదివారం నరసప్ప, నాగన్న, స్వామి దాసు సమక్షంలో నందవరం గ్రామంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఆదోని జిల్లాగా ప్రకటించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ జేఏసీ నాయకులు టీచర్ నాగన్న మాట్లాడుతూ ఆదోని జిల్లాగా ఏర్పాటు చేస్తే పాలన సౌకర్యము, విద్యా, వైద్యం అందుబాటులోకి వస్తాయని, వెనుకబడిన జిల్లాకు కేంద్ర నిధులు రావడంతో పాటు పాలన సౌకర్యం సులభంతరంగా ఏర్పాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గిడ్డయ్య, నల్లంగి నాగరాజు, గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

విశాలాంధ్ర - చాగలమర్రి : 0 - 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించిఅందరి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామంటూ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులసమ్మ,ఎంపీపీ వీరభద్రుడు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాష,టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి,షరీఫ్,మౌళాలి,హనీఫ్,జల్సాగౌస్‌లు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. అనంతరం వైద్యులు ఇమ్రాన్,అంజలిలు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5868 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం కాగా 5570 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసామన్నారు. మండల వ్యాప్తంగా 96 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. అలాగే మండలం లోని ముత్యాలపాడు గ్రామంలో పోలియో కేంద్రాన్ని సంచార చికిత్సల జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పోలియో కార్యక్రమం గురించి వైద్యురాలు సుల్తానా ను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి,ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు,హెల్త్ సూపర్‌రైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య,అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణ సమీపంలోని మారుతి నగర్ ప్రక్కన కుంట మైదానం నందు ఆదివారం ఏబీయం పాలెం చెందిన యువకులు కే ప్రదీప్, ఎస్ చిన్ని, కే ప్రకాశం, కే రవి, కె రాజ్ కుమార్, ఎస్ మేఘరాజు, సి రాకేష్, కె.ప్రశాంత్, కె.లక్ష్మన్న, పి.వెంకటేష్‌లు తన స్నేహితుడు కీ.శే.కొర్రి వెంకటయ్య కుమారుడు కీ. శే.కొర్రి అశోక్ జ్ఞాపకార్థం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ పాస్టర్ విక్టర్ పాల్ ప్రత్యేక ప్రార్థనతో ప్రారంభించారు.ఈ క్రికెట్ వేడుకలకు ఏబియం పాలెం కు చెందిన యువకులు టీములుగా ఏర్పడి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతుల కోసం హెూరా హెూరీగా పోటీపడ్డారు. చివరి పోరులో రాజు టీంపై నిర్మల్ టీం గెలవడంతో ప్రథమ స్థానం పొం దారు. దీంతో రన్నర్ టీంగా రాజు టీం నిలిచింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ వేడుకలను తన స్నేహితుని జ్ఞాపకార్థం కోసం నిర్వహించడంఅభినందించదగిన విషయమని, ఆదర్శనీయమని వారిని ఏబీయం పాలెం కు చెందిన సంఘ పెద్దలు అధ్యక్షులు సంజన్న, కార్య దర్శి రాజ్ కుమార్ (సన్నీ) టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, కౌన్సిలర్ చిన్న రాజు,టిడిపి నాయకులు కళాకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోలేద్దుల రాజన్న, ప్రవీణ్ రగడ, తదితరులు పాల్గొని వారిని అభినందించారు.

జిల్లా స్థాయిలో జ్వాలా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పాణ్యం : ఖోఖో పోటీలలో పాణ్యం మండల కేంద్రంలోని జ్వాలా ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ నారాయణ తెలిపారు. జిల్లాస్థాయిలో మొత్తం 12 చెట్లు పాల్గొనగా ఫైనల్ లో గురురాజా మరియు పాణ్యం జట్ల మధ్య జరిగిన హెూరాహెూరీ పోటీలో తమ పాఠశాల విద్యార్థినీలు చక్కని ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారని అన్నారు. పిల్లల్లో కేవలం చదివే కాకుండా ఆటపాటలతో కూడా వారిని ఉన్నత స్థితిలోకి తీసుకొని రావచ్చని కొనియాడారు. పాఠశాల విద్యార్థినిలు చూపుతున్న ప్రతిభ అమోఘమని అందు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

పేదలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ, పాత ఎస్సీ కాలనీలలో, ఇతర కాలనీలో నివాసం ఉంటున్న పేద మహిళలకు ప్రముఖ పారిశ్రామికవేత్త చక్రము సంస్థల అధినేత, జిల్లా బేస్బాల్ సంఘం అధ్యక్షులు ముల్లా షబ్బీర్ అహ్మద్ చక్రం కాంప్లెక్స్ ఆదివారం చీరలను పంపిణీ చేశారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని నూతన వస్త్రాలు కొనుగోలు చేయలేని వందమంది పేద మహిళలకు కుల మతాలకు అతీతంగా చీరలను పంపిణీ చేశారు. యేసుక్రీస్తు జన్మదినం సంతోషంగా జరుపుకోవాలని పేదలకు చీరలు పంపీణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా, షేక్షా, చాంద్ బాషా, షరీఫ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర-హొళగుంద: రాష్ట్రవ్యాప్త పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం హొళగుంద మండల కేంద్రంలోని స్థానిక నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో, దిడ్డి కాలనీలో ఏరియాలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని 0-5 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క చిన్నరులకు పోలియో రెండు చుక్కలు వేసి, వేయించడం జరిగింది. టిడిపి నాయకులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఎస్ పంపపాతి, మాజీ వైస్ ఎంపీపీ ఏరిస్వామి, టీడీపీ యువ నేత మంజునాథ్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు, ఎస్ పంపాపతి, ఎర్రిస్వామి, మంజునాథ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.